ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కామారెడ్డిలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి తదితరులు..

బాన్సువాడలో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

మహ్మద్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఫిబ్రవరి 17 : జిల్లా వ్యాప్తంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాల్లో నాయకులు కేక్‌లు కట్‌చేసి సంబురాలు జరుపుకొన్నారు. కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, దర్గాల్లో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కేసీఆర్ అన్ని వర్గాలకు సమన్యాయం చేశారని అన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమం కేవలం కేసీఆర్‌తోనే సాధ్యమని అన్నారు.

బాన్సువాడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, పార్టీ నాయకుడు షేక్ జుబేర్ స్థానిక నాయకులతో కలిసి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం కోటి వృక్షార్చన కార్యక్రమ కరపత్రాలను శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బాన్సువాడ ప్రభుత్వం మాతా శిశు దవాఖానలో రోగులకు పండ్ల పంపిణీ, పట్టణ శివారులోని నేక్ బి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కామారెడ్డిలోని మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్ నివాసం వద్ద గంపగోవర్ధన్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్‌ను కట్ చేశారు. అనంతరం మొక్కలను నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుంబాల రవియాదవ్, మాజీ కౌన్సిలర్ హఫీజ్, నాయకులు గెరిగంటి లక్ష్మీనారాయణ, గైని శ్రీనివాస్ గౌడ్, భాను ప్రసాద్, పార్టీ అధికార ప్రతినిధి బల్వంత్ రావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ జుబేర్, నాయకులు గణేశ్, నర్సింహులుగౌడ్, సాయి లు, రాములు, శ్రీనివాస్, శేఖర్‌గౌడ్, అఫ్రోజ్, మోసిన్, రాము లు, సాయిలు, శేఖర్ పాల్గొన్నారు. బీబీపేట్, దోమకొండలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్, మాజీ ఎంపీపీ బాలామణి, భిక్కనూరు, మాచారెడ్డి మండలంలోని గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్, అక్కాపూర్ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాల్‌చంద్రం, హంజీనాయక్, కిషన్, కృష్ణ, భాస్కర్, అబ్దుల్‌ఖాన్, ఎజాజ్, అజీజ్, బాబు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. రాజంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్వంతరావు, సీనియర్ నాయకుడు నల్ల వెల్లి అశోక్, కృష్ణమూర్తి, మోహన్ రెడ్డి, కమలాకర్ రావు, రమేశ్, రాజంపేట గ్రామ అధ్యక్షుడు స్వామి తదితరులు పాల్గొన్నారు. లింగంపేటలో కేసీఆర్ జన్మదిన వేడుకలను నాయకులు నిర్వహించారు. భవానీపేటలో పంట పొలాల మధ్య కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేశ్, యూత్ అధ్యక్షుడు నరేశ్, నల్లమడుగు సహకార సంఘం డైరెక్టర్ నర్సింహులు, నాయకులు శ్రీకాంత్, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి మండలం చందాపూర్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలను పొలాల మధ్య బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో తాడ్వాయి సహకార సంఘం చైర్మన్ కపిల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మంగారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు రమేశ్‌రావు, నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, రాజిరెడ్డి, తాజుద్దీన్, నవీన్ రెడ్డి, సంజీవ్, మహిళలు, రైతులు పాల్గొన్నారు. పెద్ద కొడప్‌గల్, పిట్లం మండలాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. నాగిరెడ్డిపేటలో కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. గోపాల్‌పేట రేణుకామాత ఆలయ సమీపంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిద్ధయ్య, నాయకులు దుర్గారెడ్డి, సంతోష్‌గౌడ్, యాదగిరి, వంశీగౌడ్, హన్మంత్‌రెడ్డి, కాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. రామారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల జనరల్ సెక్రటరీ బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో కేసీఆర్‌ను ఆయన నివాసంలో నిజామాబాద్ జడ్పీ మాజీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు, సీనియర్ నాయకుడు కిషన్‌రావుతోపాటు గాంధారి ఏఎంసీ మాజీ చైర్మన్ సర్వపూర్ సత్యంరావు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బిచ్కుందలో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకట్‌రావు దేశాయ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, హాజీ లక్ష్మణ్, నాల్చర్ రాజు, తానాజీ, ముఖీద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ జాతిపిత కేసీఆర్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 15: ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఎల్లారెడ్డిలో ఘనంగా నిర్వహించారు. మొదటగా పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు మాజీ ఎమ్మెల్యే పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఫాంహౌస్‌లో కేక్ కట్ చేసి, పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 14 ఏండ్లపాటు సుదీర్ఘ పోరాటం చేసి, అన్ని వర్గాలను చైతన్యపర్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన 'తెలంగాణ పిత'గా ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం సంపాదించాడన్నారు. అమలుకానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనతికాలంలోనే విఫలమైందని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిగా పనిచేస్తే గెలుపు మనదేనన్నారు. కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు జలంధర్‌రెడ్డి, ఆదిమూలం సతీశ్‌కుమార్, నాయకులు శ్రావణ్‌కుమార్, ఇమ్రాన్, సాయిలు, సాయిలు, రమేశ్, రాము, బబ్లూ, శ్రీనివాస్‌నాయక్, పటేల్ సాయిలు, నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మహ్మద్‌నగర్‌లో..

నిజాంసాగర్, ఫిబ్రవరి 17 : మహ్మద్‌నగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేసి కేసీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మొక్కలు నాటి, పటాకులు కాల్చారు. టీ కొట్టును ప్రారంభించారు. తర్వాత ఇటీవల అనారోగ్యానికి గురైన కృష్ణాగౌడ్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు, నిజాంసాగర్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ వాజీద్ అలీ, పార్టీ సీనియర్ నాయకులు గంగారెడ్డి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లింగంపేటలో..


మైలారంలో బీఆర్ఎస్ నాయకుల అన్నదానం..

గోపాల్‌పేటలో మొక్క నాటుతున్న నాయకులు

రాజంపేటలో..

బిచ్కుందలో..

పెద్ద కొడప్‌గల్‌లో..

బీబీపేటలో కేక్ కట్ చేస్తున్న జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్..

భిక్కనూరులో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గజ్యానాయక్‌తండా, చౌరస్తాలో..

చందాపూర్‌లో పంట పొలాల మధ్య కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పద్మశాలీ సంఘం నూతన అధ్యక్షుడిని

సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి పట్టణ నూతన పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన విద్యా రవికుమార్‌ను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 17: పట్టణ పద్మశాలీ సంఘం నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన విద్యా రవికుమార్‌ను మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సన్మానించారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఆయన.. రవికుమార్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు జలంధర్‌రెడ్డి, ఆదిమూలం సతీశ్‌కుమార్, నాయకులు భూంగారి రాము, శ్రావణ్‌కుమార్, నాగం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు నియామక పత్రాల అందజేత

కొత్త ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎంఈవోలు తిరుపతిరెడ్డి, అమర్‌సింగ్

నిజాంసాగర్, ఫిబ్రవరి 17 : మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్ర కార్యాలయంలో సోమవారం డీఎస్సీ 2008 బ్యాచ్‌కు చెందిన నలుగురు నూతన ఉపాధ్యాయులకు ఎంఈవోలు తిరుపతిరెడ్డి, అమర్‌సింగ్ నియామక పత్రాలు అందజేశారు. ఉమ్మడి నిజాంసాగర్ మండలానికి ఐదుగురు కాంట్రాక్టు ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో నారాయణ, భాస్కర్ గౌడ్, సంతోష్, వెంకట్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

సాయిలు (ఫైల్)

నిజాంసాగర్, ఫిబ్రవరి 17 : ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మహ్మద్‌నగర్ మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. స్థానికులు, ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన జగ్గంపల్లి సాయిలు(65) ఆరేండ్ల నుంచి బ్రతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లాడు. వారం రోజుల క్రితం సాయిలు మహ్మద్‌నగర్ వచ్చాడు. తన తమ్ముడి కొడుకు శ్రీనివాస్‌తో తన భార్య సాయవ్వ పొలానికి వెళ్లి వచ్చేసరికి సాయిలు ఇంటికి తాళం వేసి వెళ్లి పోయాడు. తిరిగి ఇంటికి రాలేదు. చుట్టు పక్కల, బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. ఇంటి నుంచి వెళ్లినపుడు తెల్లని చొక్క, దోతి ధరించి ఉన్నాడు. ఆచూకీ తెలిసిన వారు 8125558865 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు. సాయిలు భార్య సాయవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులను చెల్లించాలి

● ఎంపీడీవోలకు జీపీ కార్యదర్శుల వినతి



నాగిరెడ్డిపేట ఎంపీడీవో ప్రభాకర్‌కు వినతిపత్రం అందిస్తున్న గ్రామ కార్యదర్శులు

బిచ్కుంద మండల కేంద్రంలో ఎంపీడీవో గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామకార్యదర్శులు

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి17: పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల బిల్లులను ప్రభుత్వం చెల్లించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ప్రభాకర్‌కు గ్రామ కార్యదర్శులు సోమవారం వినతి పత్రం అందించారు. బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు. వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామ పంచాయతీ నిర్వాహణ కోసం నిధులు విడుదల చేయాలని కోరారు. పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వినతిపత్రాన్ని జిల్లా కార్యాలయానికి పంపుతున్నట్లు ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలోఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

నిధులు వెంటనే విడుదల చేయాలి..

బిచ్కుంద, ఫిబ్రవరి 17 : గ్రామ పంచాయతీలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని మండలంలోని గ్రామ కార్యదర్శులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వారు ఎంపీడీవో గోపాలకృష్ణకు వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీల్లో పాలక వర్గం కాల పరిమితి ముగిసిననాటి నుంచి రోజువారీ పారిశుద్ధ్య నిర్వహణకు కావాల్సిన ట్రాక్టర్ డీజిల్, పారిశుద్ధ్య, తాగునీటి సామగ్రి సంబంధిత దుకాణాల నుంచి తమ బాధ్యతగా భావించి ఉద్దెర తీసుకువచ్చి పనులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో కృష్ణ, కార్యదర్శులు శ్రీనివాస్‌గౌడ్, సంజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకురాలికి సన్మానం

అడ్వాలింగాల్ ఉన్నత పాఠశాలలో భోజన ఏజెన్సీ నిర్వాహకురాలిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 17: మండలంలోని అడ్వాలింగాల్ గ్రామ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకురాలిని సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో, శుచిగా తయారుచేసి పిల్లలకు వడ్డిస్తున్న నిర్వాహకురాలైన రజియా సుల్తానా, పాఠశాల పరిశుభ్రతకు ఎంతో కృషి చేస్తున్న స్కావెంజర్ భాగ్యను ఘనంగా సన్మానించారు. హెచ్ఎం పిల్లలమర్రి శివనర్సింహారావు, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, రమేశ్, మహేందర్, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

స్టార్టర్ వద్ద తేమ లేకుండా చూసుకోవాలి

బోనాల్ గ్రామంలో వంగిన పోల్ సరి చేస్తున్న విద్యుత్ సిబ్బంది

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 15: స్టార్టర్ డబ్బా వద్ద తేమ లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ డీఈ విజయసారథి సూచించారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలోని హరిజనవాడలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం బాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ట్రాన్స్‌ఫార్మర్‌పై ఓవర్‌లోడ్ కనెక్షన్లు ఉన్నాయా అనే విషయాన్ని వారు పరిశీలించారు. రైతులు తమ పొలాల వద్ద మోటర్లకు కెపాసిటర్లు లేకపోయినట్లయితే వెంటనే బిగించుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఇన్‌చార్జి ఏడీ ప్రసాద్‌రెడ్డి, ఇన్‌చార్జి ఏఈ వెంకటస్వామి, సీఎల్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ కెపాసిటర్లు బిగించుకోవాలి

లింగంపేట, ఫిబ్రవరి 17: వ్యవసాయ బోరు బావుల వద్ద రైతులు కెపాసిటర్లు బిగించుకోవాలని శెట్పల్లిసంగారెడ్డి సెక్షన్ ఏఈ హరీశ్‌రావు సూచించారు. మండలంలోని బోనాల్ గ్రామంలో సోమవారం విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. కెపాసిటర్ల వినియోగంతో కలిగే లాభాలు, విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని వ్యవసాయ పొలాల్లో వంగిన విద్యుత్ స్తంభాలను సరి చేశారు. కార్యక్రమంలో లైన్‌ఇన్‌స్పెక్టర్ కిష్టయ్య, లైన్‌మెన్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుపై

ఇరువర్గాల మధ్య వివాదం

● డీఎస్పీ, ఆర్డీవో చొరవతో సమస్య పరిష్కారం

మేజర్‌వాడి గ్రామంలో ఇరువర్గాల వారితో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాస్, ఆర్డీవో ప్రభాకర్ తదితరులు

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 17: అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులో ఇరు వర్గాల మధ్య వివాదం చెలరేగింది. మండలంలోని మేజర్‌వాడి గ్రామంలో అంబేద్కర్ వర్గం వారు అధికారులు, గ్రామస్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ముందు రోడ్డు పక్కన విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. దీంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. విగ్రహం పెడితే రోడ్డుపైనే ఉంటుందని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతాయన్నారు. గ్రామస్తులందరం కలిసి స్థలం ఎంపిక చేసిన తర్వాతే పనులు ప్రారంభించాలని సూచించారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో సోమవారం డీఎస్పీ శ్రీనివాస్, ఆర్డీవో ప్రభాకర్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై మల్లారెడ్డి గ్రామానికి చేరుకొని ఇరు వర్గాలతో మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి విచారణ చేపట్టారు. ఇరువర్గాల మధ్య రాజీ కుదిర్చారు. పాఠశాల పక్కనే ఉన్న గ్రామ కంఠం భూమిని ఎంపిక చేసి అక్కడ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అం దరి సమక్షంలో కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేసి, నిర్మాణ పను లు ప్రారంభించారు. ఆర్ఐ నవాజ్, సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

పరీక్షా పే చర్చ పై

విద్యార్థులకు అవగాహన

రామారెడ్డి, ఫిబ్రవరి17: మండల కేంద్రంలో 9,10వ తరగతులు, జూనియర్ కళాశాల విద్యార్థులకు సోమవారం రామారెడ్డి రైతువేదికలో నాన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షాపే చర్చ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈవో ఆనంద్‌రావు, మండల వైద్యాధికారి సురేశ్, స్థానిక ఎస్సై నరేశ్ హాజరయ్యారు. విద్యార్థులకు పరీక్ష సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సొడం నవీన్ పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం

లింగంపేట, ఫిబ్రవరి 17: మండలంలోని నల్లమడుగు గ్రామానికి చెందిన హయాజ్‌కు తోటి ట్యాంకర్ డ్రైవర్లు సోమవారం రూ.60వేల ఆర్థికసాయం అందించారు. హయాజ్ బైక్‌పై బంధువుల ఇంటికి వెళ్లి వస్తుండగా బాన్సువాడ ప్రాంతంలో ప్రమాదం జరిగి కాలు విరిగింది. ఆపరేషన్ చేశారు. ట్యాంకర్ డ్రైవర్‌గా పని చేస్తున్న హయాజ్ నిరుపేద కావడంతో, తోటి డ్రైవర్లు తమ వంతుగా రూ.60వేలు జమ చేసి అందజేశారు.

బాధితుడికి ఆర్థికసాయం అందజేస్తున్న ట్యాంకర్ డ్రైవర్లు

ఆట పాటలతో బోధన చేయాలి

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి17: ఆట, పాటలతో విద్యార్థులకు విద్యా బోధన అందించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గోపాల్‌పేట ఉన్నత పాఠశాలలో వజ్రోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి ఉపాధ్యాయులు గుర్తింపు పొందాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆట పాటలతో విద్యా బోధన చేపట్టారు. విద్యార్థులకు చదవడం, రాయటం, కథలు, పద్యాలు చెప్పడం తదితక పోటీలను నిర్వహించారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమావేశంలో విద్యార్థులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాంరెడ్డి తదితరులు